
# నూతన ప్రచురణలు




ఎ. చౌహావ్ కథలు

– రాచమల్లు రామచంద్రారెడ్డి

పేజీలు : 144 వెల: 100/-

**మా**నవజాతి చరిత్రలోనే ఒక మూల మలుపు రష్యన్ అక్టోబర్ మహా విప్లవం. ఆ విప్లవానికి పూర్వ రష్యాలోని ప్రజల జీవన స్థితిగతులకు చేహావ్ అద్దం పడితే, విప్లవ సమయంలోను, అనంతర తక్షణ కాలంలోను పరిస్థితిని గోర్కీ ప్రతిబింబించారు. ఇక షోలహోవ్ అక్టోబర్ విప్లవ అనంతర రష్యా పరివర్తన గురించి ప్రధానంగా రచనలు చేశారు. ఈ ముగ్గురి కాల్పనిక కథా సంకలనాలను చదివిన పాఠకుడు రష్యా ప్రజల జీవన పరిస్థితులను, పరిణామాలను అవగతం చేసుకోగలుగుతాడు. అదే వీటి ప్రత్యేకత.

మిహాయిల్ షోలొహొవ్ కథలు

పుప్పల లక్ష్మణరావు

పేజీలు :152 వెల 100/-

**మా**నవజాతి చరిత్రలోనే ఒక మూల మలుపు రష్యన్ అక్టోబర్ మహా విప్లవం. ఆ విప్లవానికి పూర్వ రష్యాలోని ప్రజల జీవన స్థితిగతులకు చెహోవ్ అద్దం పడితే, విప్లవ సమయంలోను, అనంతర తక్షణ కాలంలోను పరిస్థితిని గోర్కీ ప్రతిబింబించారు. ఇక షోలహోవ్ అక్టోబర్ విప్లవ అనంతర రష్యా పరివర్తన గురించి ప్రధానంగా రచనలు చేశారు. ఈ ముగ్గురి కాల్పనిక కథా సంకలనాలను చదివిన పాఠకుడు రష్యా ప్రజల జీవన పరిస్థితులను, పరిణామాలను అవగతం చేసుకోగలుగుతాడు. అదే వీటి ప్రత్యేకత.







మాక్సీమ్‌గోర్కీ కథలు


– రాచమల్లు రామచంద్రారెడ్డి

పేజీలు : 216 వెల: 150/-


మానవజాతి చరిత్రలోనే ఒక మూల మలుపు రష్యన్ అక్టోబర్ మహా విప్లవం. ఆ విప్లవానికి పూర్వ రష్యాలోని ప్రజల జీవన స్థితిగతులకు చెహోవ్ అద్దం పడితే, విప్లవ సమయంలోను, అనంతర తక్షణ కాలంలోను పరిస్థితిని గోర్కీ ప్రతిబింబించారు. ఇక షోలహోవ్ అక్టోబర్ విప్లవ అనంతర రష్యా పరివర్తన గురించి ప్రధానంగా రచనలు చేశారు. ఈ ముగ్గురి కాల్పనిక కథా సంకలనాలను చదివిన పాఠకుడు రష్యా ప్రజల జీవన పరిస్థితులను, పరిణామాలను అవగతం చేసుకోగలుగుతాడు. అదే వీటి ప్రత్యేకత.

# నూతన ప్రచురణలు

**మీరు జర్నలిస్టులా ?**
**- ఎస్. వీరయ్య**
**పేజీలు : 72, వెల : 40/-**





**పా**త్రికేయ వృత్తిలో సామాజిక స్పృహను ప్రదర్శించటం ఒక సవాలుగా మారింది. ఇది సాహసంతో కూడుకున్న ప్రక్రియ. ప్రజల పట్ల అంకితభావం, దేశం పట్ల నిబద్ధత, నిజాయితీ కీలకపాత్ర పోషిస్తాయి. సమాజంలో వస్తున్న పరిణామాలను అనునిత్యం అధ్యయనం చేసినపుడు తను నడవాల్సిన మార్గం ఎంచుకోగలరు. అంతేకాదు. పాత్రికేయ వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవటం, వివిధ సమస్యలు, పరిణామాల పట్ల లోతైన అవగాహన పెంచుకోవటం, రాజకీయ స్పృహ కలిగి వుండటం అవసరం. పాఠకులకు తెలియని సమాచారం తాను తెలుసుకొని అందించటం ఇక్కడ పాత్రికేయుల బాధ్యత. పత్రికా రంగానికి చారిత్రకంగా ఉన్న ఔన్నత్యం రీత్యా పాత్రికేయుల పట్ల గౌరవం ఏర్పడింది. వ్యక్తిగత శక్తి సామర్థ్యాలు, అవగాహన, నైపుణ్యం పెంచుకోవటం, సమాజం పట్ల నిబద్ధతతో పనిచేయటం ద్వారా తాను పొందుతున్న గౌరవానికి అర్హత సంపాదించాలి. ఇలాంటి అంశాలను వివరించి, చర్చకు దోహదపడేదే ఈ చిన్న పుస్తకం.




**ఆధునిక తెలుగు సాహిత్య విమర్శ**
**- యాకూబ్**
**పేజీలు : 274, వెల : 200/-**


**తె**లుగులో ఆధునిక సాహిత్య విమర్శ సాగిన తీరుతెన్నుల్నీ దాని లోతుపాతుల్నీ యెప్పటికప్పుడు ప్రచురితమైన కొత్తకొత్త నాదాల్నీ ధోరణుల్నీ మొత్తం దాని ప్రస్థానాన్ని విమర్శకుల లోటుపాటుల్తోక సహా తెలుసుకోడానికి యాకూబ్ పరిశోధన ఒక గైడ్‌బుక్‌లాగా, రెడీరికనీర్‌లాగా తోడ్పడుతుంది అనడంలో యెలాంటి సందేహం లేదు.

**ఆదివాసీ ఆత్మగానం**
**- వి.ఎస్.వి.కె. శాస్త్రి**
**పేజీలు : 152, వెల : 90/-**




**గి**రిజన జీవన విధానం ఇంతకు ముందు పూర్తి ప్రత్యేకతను సంతరించుకుంటే, ఈ మధ్యన బయటి ప్రపంచంతో సంబంధాలు పెరిగిన తరువాత మార్పులు త్వరితంగా వస్తున్నాయి. కొన్ని మంచిని కలిగించే మార్పులయితే, మరికొన్ని సమాజాన్ని, వ్యక్తుల జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తున్న మార్పులు. భారత రాజ్యాంగం, ప్రత్యేక చట్టాలు గిరిజనులకు అన్ని విధాలైన రక్షణలు కల్పిస్తూ, వారు హుందాగా బతికేలా చేసి, బయటి ప్రాంతాలతో వారు నివసించే ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చెయ్యాలని చెబుతుంటే, అందుకు విరుద్ధంగా ఎన్నుకోబడిన ప్రభుత్వాలు చేపడుతున్న చర్యలు గిరిజనుల మౌలిక అస్తిత్వాన్ని దెబ్బతీసేలాగ కనిపిస్తున్నాయి. ఈ మధ్యన సరళీకరణ, ప్రపంచీకరణ విధానాలు ముమ్మరం కావటంతో గిరిజన ప్రాంతాలలోని సహజ వనరులపై దాడి ఎక్కువ అవుతోంది. గిరిజనులు నిరాశ్రయులు అవుతున్నారు. సరళీకరణ అనంతర గిరిజనుల జీవన విధానాలకు అద్దంపడుతుంది ఈ పుస్తకం.

# నూతన ప్రచురణలు




జేన్ గుడాల్
– కె.బి. గోపాలర్
పేజీలు : 72 వెల : 50/-

జేన్ గుడాల్ మామూలు పద్ధతిలో చదువుకుని పనిలో దిగిన పరిశోధకురాలు కాదు. అయినా ఆమె ఈ ప్రపంచంలో మరెవరూ చేయని సాహసం చేసి చింపాంజీల గురించి పరిశీలించడానికి అడవులకు వెళ్లింది. మామూలు చదువు లేకున్నా చివరికి ఆమె డాక్టరేట్ పట్టాన్ని కూడా పొందింది. అది నిజానికి గొప్ప విషయం కాదు. కానీ మనిషికి అన్నిటికన్నా దగ్గరి జాతిగా గుర్తింపు పొందిన చింపాంజీలను గురించి ఆమె చేసిన పరిశోధనకు వచ్చిన గుర్తింపు ఒక డాక్టరేట్ కన్నా ఎంతో ఎక్కువ. అటువంటి పరిశోధకురాలి కథ ఇది.

అబద్ధాలే ఆయుధంగా
– కె.ఎల్. కాంతారావు
పేజీలు : 144, వెల : 90/-





ఇటీవలి కాలంలో మతోన్మాద శక్తులు బాగా విజృంభించాయి. దేశ ప్రజల మనస్సులలో విషం నింపడానికి తీవ్రంగా కృషి చేస్తున్నాయి. దానికి సాధనంగా అబద్ధాలను ఆయుధాలుగా చేసుకుంటున్నాయి. దేశ అత్యున్నత స్థానాలలో ఉన్నవారు కూడా ఈ అబద్ధాల ఆయుధాలనే ఆసరా చేసుకొని ముందుకు సాగుతున్నారు. బాధాకరమైన విషయమేమంటే, 1925 నుండి అంటే దాదాపు వంద సంవత్సరాల నుండి సంఘపరివార్ మతోన్మాద భావజాలాన్ని ప్రణాళికాబద్ధంగా ప్రజల మనస్సులలోకి ఎక్కిస్తుంటే దేశభక్తులు దానికి విరుగుడుగా దేశభక్త భావజాలాన్ని ప్రజల కందించడానికి విస్తృత ప్రయత్నం చేయలేదు. అలాంటి మతోన్మాద వ్యతిరేక చైతన్యాన్ని పెంపొందించేందుకు ఓ ప్రయత్నమే ఈ పుస్తకం.




ఫ్లోరైడ్ నీళ్ళు
– బి. కిషోర్ కుమార్
పేజీలు : 18 వెల : 30/-

**బి. కిషోర్ కుమార్** ఉపాధ్యాయుడు, రచయిత, చిత్రకారుడు, దర్శకుడు. వీరి స్వస్థలం నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ. వీరు నల్లగొండ జిల్లాలో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రభుత్వ పాఠ్య పుస్తకాలకు, అనేక బాల సాహిత్య పుస్తకాలకు చిత్రాలు, ముఖచిత్రాలు గీశారు. 'బొమ్మలు గీయడం ఎందుకు నేర్చుకోవాలి' అనే పుస్తకాన్ని రచించారు. రెడ్‌లిస్ట్ అనే బాలల చలన చిత్రాన్ని స్వీయ దర్శకత్వంలో నిర్మించారు.

# నూతన ప్రచురణలు





**నువ్వేమిటో నీ ఆహారం చెబుతుంది**
**– డా॥ దేవరాజు మహారాజు**
**పేజీలు : 64 వెల: 45/-**

బాగా చదువుకున్నవారికి సైతం ఆహారం గురించి సరైన అవగాహన ఉండటం లేదు. అందుకు కారణం వారు దాని పట్ల శ్రద్ధ చూపకపోవడమే. కొందరు ఆకలికి ఆగలేక ఏదో ఒకటి తింటూనే ఉంటారు. మరికొందరు పనిలో పడి ఆకలి మరచి, తిండిని అశ్రద్ధ చేస్తారు. వేగవంతమైన జీవితం, పని ఒత్తిడి ఆధునికుల్ని స్థిమితంగా ఆహారం తీసుకోనివ్వడం లేదు. గంటల తరబడి కష్టపడి ఇల్లాలు వంట చేస్తే, రెండు నిమిషాల్లో నాలుగు మెతుకులు గతికి బయటపడే ఉద్యోగస్థులే ఎక్కువ. ఇది సరికాదు. టీవీల ముందు కూర్చొనే సమయాన్ని తగ్గించి, ఆహారానికి కొద్దిపాటి సమయాన్ని కేటాయిస్తే మన ఆరోగ్యాన్ని చాలావరకు కాపాడుకోవచ్చు. నువ్వేమిటన్నది నువ్వు తినే ఆహారమే నిర్ణయిస్తుంది.

**సినారె కవిత్వానుశీలనం**
**రాచపాళెం చంద్రశేఖర రెడ్డి**
**పేజీలు :128, వెల 80/-**





**ఆ**రున్నర దశాబ్దాల కవిత్వ జీవితం గల కవి మీద నా నాలుగు దశాబ్దాల సాహిత్య విమర్శ జీవితంలో నేను రాసిన విమర్శ ఇంతే. ఈ రాయడం ఒక రాయడమే కాదనిపించింది. ఈ అసంతృప్తిలోంచే "సినారె కవిత్వానుశీలనం" (డా॥ సి.నారాయణరెడ్డి గారి కవిత్వ పరామర్శ) అనే గ్రంథం పుట్టుకొచ్చింది. ఈ వ్యాసాలన్నీ గత నాలుగు నెలల్లో రాసినవే. ఈ వ్యాసాలను సి. నారాయణరెడ్డి గారి 86 వ జన్మదినం సందర్భంగా జూలై 29 న విభిన్న పత్రికలలో ప్రచురిద్దామని భావించాను. మే నెల 26 న 'దేశం ముందడుగు వేయాలి' అనే కవిత్వ రచనా నేపథ్యం గురించి కనుక్కుందామని సి. నారాయణరెడ్డి గారికి ఫోన్ చేశాను. వారి కుమార్తె గంగ గారు మాట్లాడించారు. అప్పుడు ఆయన తనకేమీ గుర్తులేవని బలహీనంగా మాట్లాడారు. అప్పుడే నాకు బాధ కలిగింది. అయినా ఆయన ఇంత త్వరగా కన్నుమూస్తారని అనుకోలేదు. 12.06.2017 ఉదయన్నే వారు కన్నుమూశారు. అభ్యుదయ గొంతు మూగబోయింది. వారు మరణించాక మరికొన్ని వ్యాసాలు రాశాను.




**దళిత గీతాలు**
**– జయధీర్ తిరుమలరావు**
**పేజీలు : 272 వెల: 200/-**

**మబ్బుల్లారా వెళ్ళిపోకండి ఇక్కడ కూడా కురవండి మా వాడలు కూడా ఈ దేశంలో ఒక భాగమే గత స్మృతుల మీద ఎవరైనా శవ వస్త్రం కప్పండి అప్పుడప్పుడు అవి లేచి మమ్మల్ని భయపెడుతున్నాయి మా దేశంలోనే మీ వలస దాదులకి గురి అయ్యాం మీరు పౌరులుగా మేము శరణార్థులుగా మిగిలిపోయేం గుడిగుండెల్లో మేము కూడా ప్రవేశం అడిగేం కాని దేవుళ్ళకే కాదు మనుషులకి కూడా దూరమయ్యాం అద్దె కొంపలు సైతం మమ్మల్ని తిరస్కరించాయి సత్రాలు కూడా బైటకు విసరి మమ్మల్ని సత్కరించాయి కుళాయి నీరు మురికి కాలవల్లో ప్రవహించు గాక మేం వాటిని దోసిట్లో అందుకుంటే దోషం అవుతుంది.**

# నూతన ప్రచురణలు






ఖగోళశాస్త్రం వినోదం-విజ్ఞానం
- వి. కొమరోవ్
పేజీలు : 272, వెల : 175/-

అంతరిక్షాన్ని గురించిన ఒక నూతన దృష్టిని ఖగోళశాస్త్రం ప్రసాదిస్తుంది. మనల్ని ఆవరించి వుండే ప్రపంచాన్ని గురించి తెలుసుకోవడం, దాన్ని గురించిన సాపేక్ష జ్ఞానం నుంచి సంపూర్ణ జ్ఞానాన్ని పొందడంలో గతితార్కిక ప్రక్రియల అభివృద్ధిని ఎంతో బాగా విశదీకరిస్తుంది. ఏవో అద్భుతమైన విషయాలని పాఠకుడి ముందుంచడం రచయిత ధ్యేయం కాదు. శాస్త్రీయ భావాల అభివృద్ధిలో గతితార్కిక స్వభావాన్ని వివరిస్తూ, నిష్పాక్షికంగా, సృజనాత్మకంగా ఆలోచించడం, కొత్తవీ, మౌలికమైనవీ అయిన భావాలని రూపొందించడం వాస్తవంలో నేడు ఎంత అవసరమో పాఠకుడికి తెలియచేయడమే రచయిత ధ్యేయం.

నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్
- కె.బి. గోపాలం
పేజీలు : 72, వెల : 50/-

మనం ఒక గొప్ప మనిషి గురించి కొన్ని ముచ్చట్లు తెలుసుకోబోతున్నాం. వెళ్లే చోట ఎలాగుంటుందో తెలియదు. ఏమవుతుందో తెలియదు. అసలు తిరిగి వస్తామా తెలియదు. అటువంటి ఒక ప్రయాణానికి కూడా నేనున్నానంటూ బయలు దేరిన ఒక సాహసి, ఒక పిపాసి గురించిన కథ ఇది. అతను బయలుదేరి వెళ్లిన చోటు ఈ భూమి మీదిది కాదు. ఏకంగా చంద్రుని మీద ఉంది. అతనితోబాటు ఆ ప్రయాణంలో మరో ఇద్దరు ఉన్నారు. అయినా, నాయకుడు మాత్రం ఆర్మ్‌స్ట్రాంగ్ అనే ఇతను మాత్రమే! ఆయన వేసిన ఒక చిన్న అడుగును మానవాళి గమనంలోనే మహత్తరమయిన అంశంగా ఆయనతోబాటు అందరూ వర్ణించారు.





ఐజాక్ న్యూటన్
- కె.బి. గోపాలం
పేజీలు : 80 వెల : 50/-

ఐజాక్ న్యూటన్ వంటి మనిషిని మీరే కాదు, మరెవరూ చూచి ఎరుగరు. అతను చాలా చికాకు మనిషి. మనుషులంటే నచ్చని వాడు. ఎప్పుడు ఎలాగ ఉంటాడో తెలియదు. అందరూ తనకు శత్రువులు అనుకుంటాడు. ఎంతో రహస్యంగా ఉంటాడు. చివరికి అన్నం తినడం కూడా మరిచిపోతాడు. అతనిలో ఎవరికీ నచ్చని గుణాలు ఎన్నో ఉండేవి. కానీ అతను చాలా తెలివిగలవాడు. చాలా చాలా తెలివిగలవాడు. ఆ తెలివి కారణంగానే ప్రపంచం ఒక కొత్తబాటలో నడిచింది. అతను లెక్కలు చెప్పాడు. చిన్న, పెద్ద వస్తువుల మధ్యన ఉండే ఆకర్షణ గురించి చెప్పాడు. వస్తువుల కదలిక గురించి కూడా చెప్పాడు. ఐజాక్ న్యూటన్ అన్న మనిషి ఆ కాలంలో ఆ సంగతులను ప్రపంచానికి వివరించకుంటే, సైన్స్ ఇవాళ ఇలా ఉండేది కాదు. ప్రపంచంలోని చాలా విషయాలు ఇవాళ ఇలా ఉండేవి కావు.

# తెలంగాణ సాహిత్యం




**తెలంగాణ 'రాష్ట్ర ఉద్యమం' అనంతరం 1990-2016**

**- డా॥ సిల్వేరు మహేష్**


**పేజీలు : 216, వెల : 100/-**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణ ఉద్యమ చరిత్రను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించి, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (TSPSC) నిర్వహించే Group I,II, IV, JL, DL, యస్.ఐ, కానిస్టేబుల్, విఆర్ఎ, విఆర్ఓ మరియు ఇతర అన్ని పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యే అభ్యర్థులకు తెలంగాణ ఉద్యమ చరిత్రపై అవగాహన తప్పనిసరిగా ఉండాలని సిలబస్‌ను రూపొందించారు. ప్రస్తుతం మార్కెట్లలో వున్న పుస్తకాల సైజును చూస్తే అభ్యర్థులు ఈ పుస్తకం ఇప్పట్లో చదవలేము అనే సందేహం - అనవసర విషయాలు, సిలబస్ అసమగ్రంగా వుండి అభ్యర్థులలో గందరగోళ పరిస్థితి నెలకొంది. అలాంటి గందరగోళ పరిస్థితి లేకుండా (TSPSC) సిలబస్ ఆధారంగా అనవసరమైన విషయాలు లేకుండా, సూటిగా, సమయం వృథా కాకుండా, ముఖ్యమైన విషయాలు తెలియచేసిన పుస్తకం ఇది.


**తెలంగాణ దర్శిని**

**కె. చంద్రమోహన్, తంగిరాల చక్రవర్తి**

**పేజీలు : 90, వెల 90/-**




ఇప్పుడు తెలంగాణ 31 జిల్లాలతో ఉంది. ఈ మొత్తం జిల్లాల సమాచారాన్ని విడివిడిగా ఇస్తూ వెలువడిన పుస్తకాలు తక్కువగా ఉన్నాయి. అంతే కాకుండా అవి ప్రధానంగా పోటీ పరీక్షల విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని తయారయినవి. దీనితో పాటు, ఉద్యోగులు, వ్యాపారులు, మేధావులు, పాత్రికేయులు - ఇలా అనేక వృత్తులలో ఉన్నవారి రోజువారీ అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని సమాచారాన్ని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలా రెండు విధాలా ఉపయోగపడేదే ఈ చిన్న పుస్తకం.




**వీరతెలంగాణ పోరాట గాథలు**

**- నాటి యోధుల జ్ఞాపకాలు**


**పేజీలు 143 : వెల 70/-**

వీరోచిత తెలంగాణ విప్లవ గాథలు కొన్ని ఈ ప్రచురణలో వెలువడ్డాయి. ఆ మహత్తర పోరాటంలో వేల సంఖ్యలో సంభవించిన ఘటనలలో ఇవి కొద్ది సంఖ్యలో కొన్ని ప్రాంతాలకు పరిమితమైనవి మాత్రమే. ఐనా ఆ పోరాటం ఆరంభమై విజృంభించిన ప్రాంతాల్లో ప్రఖ్యాతి వహించిన పోరాట రూపాలు ఈ రచనల్లో వెల్లడైనాయి. ఇవి ఊహాజనితాలు గావు. విని వ్రాసిన చిత్రీకరణలూ గావు. ఆయా సందర్భాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్న నాయకులు తమ అనుభవాలను, జ్ఞాపకాలను ఆధారం చేసుకొని స్వయంగా వ్రాసినవే ఈ గాథలు.

**తెలంగాణ చరిత్ర, సంస్కృతి, సాహిత్యం**


**- డా॥ పదాల జగన్నాథరావు**

**పేజీలు 256 : వెల 250/-**




ప్రతి అధ్యాయంలో వివరణాత్మక సమాచారం (డిస్క్రిప్టివ్ మెటీరియల్) చదివిన తరువాత అంశాల వారీ బిట్‌బ్యాంక్, అప్పటి వరకు చేసిన సాధనను పరీక్షించుకునేందుకు ప్రాక్టీస్ ప్రశ్నలు, ఆ తరువాత మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఉన్నాయి. ఈ తరహాలో రూపొందించిన తెలంగాణ చరిత్ర, సంస్కృతి, సాహిత్యం వివరిస్తున్న పుస్తకం ఇది. ప్రత్యేక శ్రద్ధతో నూతన సిలబస్‌తో రూపొందించినది ఈ పుస్తకం. సివిల్స్, గ్రూప్-I, గ్రూప్-II, గ్రూప్-III, గ్రూప్-IV, జె.ఎల్., డి.ఎల్., తెలుగు పండిట్ TPT, ఎస్.ఐ. ఆఫ్ పోలీస్, జర్నలిజం అన్ని విశ్వవిద్యాలయాల NET SET, M.A. ఎంట్రన్స్, D.S.C. ఇలా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇచ్చే ఏ ఉద్యోగానికైనా, దానికి సంబంధించిన ఏ పోటీ పరీక్షకైనా ఈ పుస్తకం ఉపయోగపడుతుంది.

# తెలంగాణ సాహిత్యం




**తెలంగాణ పోరాట వారసత్వం**

**- జి. రాములు**


**పేజీలు : 32, వెల : 25/-**

దేశానికంతటికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినా, తెలంగాణ గడ్డపై నిజాం నిరంకుశ పాలనే కొనసాగుతుండేది. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం ప్రారంభమైన ఉద్యమం అంచెలంచలుగా ఎదిగి రాజరికాన్ని అంతం చేసింది. ఈ పోరాట ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సంవత్సరం తర్వాతనైనా తెలంగాణ స్వాతంత్ర్యం పొంది, భారత యూనియన్‌లో విలీనం అయింది. ఈ పోరాటమే లేకుంటే, పరిస్థితి మరెంత అంధకారంగా ఉండేదో ఊహించుకోవచ్చు. పోరాడి సాధించుకున్న స్వాతంత్ర్యానికి వున్న విలువ ఎలాంటిదో అది ఎంత విశిష్టమైందో తదుపరి తరాలు ఆ పోరాటానికిస్తున్న విలువను బట్టి నిర్ధారించుకోవచ్చు. ఈ అంశాలను స్థూలంగా వివరించేది ఈ చిన్న పుస్తకం.


**తెలంగాణ సాగునీటి వనరులు - అవకాశాలు**

**- సారంపల్లి మల్లారెడ్డి**

**పేజీలు 144 : వెల : 80/-**




తెలంగాణ రాష్ట్రం కృష్ణా, గోదావరీ నదుల మధ్య ఉంది. అయినా, సాగునీటి, త్రాగునీటి కొరత తీవ్రంగా ఉంది. రాష్ట్రంలో భారీ, మధ్యతరహా ప్రాజెక్టుల ద్వారా సాగు భూమిలో 5.74 శాతానికి మాత్రమే నీటి వనరులున్నాయి. 32 శాతం భూమి 18.40 లక్షల బావుల ద్వారా సాగౌతున్నది. వర్షాలు బాగా పడిన రోజులలో 32 శాతం సాగౌతున్నది. వర్షాలు సరిగా లేకపోతే బావుల కింద నాలుగోవంతుకు తగ్గిపోతుంది. లిఫ్టు పథకాలు ఉన్నా పనిచేయడం లేదు. ఎక్కడైనా నామమాత్రంగా పనిచేసినా విద్యుత్ సరఫరా గ్యారంటీ లేదు. వ్యవసాయరంగానికి 9,771 మిలియన్ యూనిట్లు అవసరమని తెలంగాణ రెగ్యులేటరీ కమీషన్ తెలిపింది. యూనిట్‌కు రూ.5 చొప్పున లెక్కవేస్తే రూ.4874 కోట్లు వ్యయం అవుతాయి. సోలార్ విద్యుత్ అయితే యూనిట్‌కు 7 రూపాయలు లెక్కవేస్తే రూ.8వేల కోట్లు అవుతుంది. ఈ మొత్తం ప్రభుత్వాలు భరించగలవా ? అందువల్ల సాగుభూమికి నీటివనరుల కల్పనే అత్యంత కీలకం.




**తెలంగాణాలో రైతాంగ భూఉద్యమాలు**

**తెలుగు : సారంపల్లి మల్లారెడ్డి**

**పేజీలు 104 : వెల : 60/-**

నేటికీ భూసమస్య కీలకంగా ఉంది. భూమిపై హక్కుల సాధన కొరకు, జమిందారీ ప్రాంతాలలో భూమిపై హక్కుల సాధనకు, కౌలు తగ్గింపునకు, కౌలుదార్ల రక్షణకు, సాగునీటి వనరులు ఏర్పాటుకు చరిత్రాత్మక పోరాటాలు జరిగాయి. ఈ పోరాటాల ఫలితంగానే కొంతమేరకైనా పాలకులు తమకు ఇష్టంలేకున్నా భూ సంస్కరణల చట్టం తేవడం జరిగింది. భూదాన భూములను, ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనులకు భూములను ఉద్యమాలు చేసి సాధించుకున్నారు. ఇప్పటికీ పోరాటాలు కొనసాగుతూనే ఉన్నాయి. రానున్న పోరాటాలకు ఎత్తుగడలు రూపొందించాలి. అందువలన గత చరిత్రను కూడా అధ్యయనం చేయాల్సిన అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని రూపొందించిన రచన ఇది.

**వీరతెలంగాణ మాది**

తెలకపల్లిరవి, సంు జి. రఘుపాల్,


మత్రి మహేందర్ రెడ్డి, సయ్యద్ విప్రాద్

పేజీలు : 210 వెల : 90/-




ఉరికంబాలను ధిక్కరించిన వీరులూ.. కుటుంబాలనే వదులుకున్న వీరులూ.. ప్రజా కంటకులను దునుమాడిన సాహసులూ... చిత్రహింసలకు లొంగని ధీరోదాత్తులూ.. సాయుధ పోరాట సీమలో సామాన్యుల సాహసమెట్టిదో సందర్శించండి! చరిత్రతో సంభాషించండి.

# తెలంగాణ సాహిత్యం




**గ్రామీణ తెలంగాణ**

**- ఎస్.వి.కె**

**పేజీలు 196 : వెల : 90/-**

ఇంతకు ముందు కూడా గ్రామ సర్వేలు అనేకం జరిగాయి. అవి ప్రధానంగా అకడమిక్ పరిశోధకుల ఆధ్వర్యంలో జరిగాయి. ఒకటి రెండు గ్రామాలకు పరిమితం అయిన పరిశోధనలు జరిగాయి. కానీ ఇప్పటి సర్వే విస్తృతంగా జిల్లాలు, ప్రాంతాల్లో వ్యవసాయ పద్ధతులను పరిగణనలోకి తీసుకుని జరిగింది. అంతేకాక విషయ జ్ఞానం కోసమే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంత ఉద్యమాలకు తోడ్పడేందుకు ఈ సర్వే ఉద్దేశించింది. అందుకే సర్వే ప్రక్రియలో అన్ని దశల్లోనూ ఉద్యమ కార్యకర్తలు భాగస్వాములు అయ్యారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంతో పాటు అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం, అఖిల భారత కిసాన్ సభ కార్యకర్తలు అన్ని దశల్లోనూ భాగస్వాములు అయ్యారు. ఉద్యమ శ్రేయోభిలాషులు అయిన మేధావులు ఈ కృషికి ప్రత్యక్షంగా, పరోక్షంగా తోడ్పడ్డారు. అనుభవజ్ఞులైన మేధావుల నైపుణ్యం, కార్యకర్తల క్షేత్రస్థాయి పరిజ్ఞానం మేళవింపబడటం ఈ సర్వే విశేషమే కాక సర్వే ఫలితాలు మరింత ప్రయోజనాత్మకంగా ఉండేందుకు తోడ్పడింది. విశ్లేషణ ఫలితాలను పరిశీలించిన వారెవరైనా ఈ విషయాన్ని గమనిస్తారు.


**- బి.వి. రాఘవులు**

**వీర తెలంగాణా విప్లవపోరాటం - గుణపాఠాలు**

- పుచ్చలపల్లి సుందరయ్య

తెలుగు : బొమ్మారెడ్డి, వాసిరెడ్డి సత్యనారాయణ

పేజీలు : 498 వెల : 200/-




వీర తెలంగాణా విప్లవ పోరాటం మన దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగిన మహోన్నతమైె విప్లవ ప్రజా పోరాటం. భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నిర్మూలన కోసం ప్రారంభమైన తెలంగాణా ప్రజాందోళన చివరికి సాయుధ పోరాట స్వరూపాన్ని తీసుకొని నైజాం ముష్కర మూకలనూ ఆ తరువాత నెహ్రూ సైన్యాలను ఎదిరించి అయిదేండ్లపాటు 1946 నుండి 1951 వరకూ సాగింది. గత రెండు వందల సంవత్సరాల చరిత్రలో తెలంగాణా ప్రజా పోరాటంతో పోల్చదగిన ఉద్యమం గాని, పోరాటం గాని మన దేశ చరిత్రలోనే లేదు.




**జయహో తెలంగాణ**

**- సామాజిక గీతాలు**

**పేజీలు 48 : వెల : 20/-**


శ్రమజీవుల చెమట చుక్కల నుండి పుట్టిన పాట. పాట చైతన్యంతో సకల జనులు పోరాడి తెచ్చిన తెలంగాణ మహాజనులకు ఏమిచ్చింది. భౌగోళిక తెలంగాణ వచ్చింది. సామాజిక తెలంగాణ కావాలి. ఎస్.సి., ఎస్.టి., బి.సి., ఎం.బి.సి., మైనార్టీల అభివృద్ధే నిజమైన అభివృద్ధిగా భావించి తెలంగాణలో తొలి అడుగులు వేస్తున్న సామాజిక న్యాయ, సమగ్రాభివృద్ధికై మహా జన పాదయాత్ర ప్రకటించిన వెనువెంటనే కవులు, రచయితలు స్పందించి రాసిన పాటలే ఈ సామాజిక గీతాల సంకలనం. సామాజిక న్యాయ సాధనకై నడుం కట్టిన పాదయాత్రకు పాట, మాట, ఆట రాతలతో జతకడదాం! కల్సి నడుద్దాం. కల్సి పాడుదాం. ఒక కొత్త చరిత్రకు పునాదులు వేద్దాం. ఈ పాటల్ని ఆదరిద్దాం. ప్రతి పల్లెలో పాడుకుందాం. ప్రజలలో చైతన్యం నింపుదాం.

# తెలంగాణ సాహిత్యం


**ఉత్తర తెలంగాణా అభివృద్ధి - కొన్ని సూచనలు**

**- కొలిపాక నాందేవ్**

పేజీలు : 112, వెల :50/-




ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో అభివృద్ధికి పుష్కలమైన వనరులున్నాయి. అడవులు, ఖనిజ సంపదకు కొదువ లేదు. సాగు, తాగునీరు కల్పించేందుకు అవకాశాలు మెండుగానే ఉన్నాయి. మన అవసరాలు తీర్చుకోను పక్క రాష్ట్రాలను ఆదుకునేంత వర్షపాతము, నీటి వనరులు ఈ జిల్లాల సొంతం, రహదారులు, రైలు, విమాన మార్గాలు రాష్ట్ర అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తాయి. మెరుగైన రవాణా వ్యవస్థ ఉంటే పెట్టుబడులను ఆకర్షించడానికి వీలవుతుంది. పరిశ్రమలు ఏర్పాటు, తద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఒక ఆవాస ప్రాంత రోడ్డు గ్రామ రోడ్డుతో, గ్రామం నుండి మండల కేంద్ర రహదారితో, మండల కేంద్ర రహదారులు జిల్లా ప్రధాన రహదారులతో కనెక్టివిటీ ఉండటం ఆవశ్యం. ఉత్తర తెలంగాణా అభివృద్ధికి సంబంధించిన పలు ఈ అంశాలతో పాటు విద్య, వైద్యం తదితర అంశాలనూ ప్రస్తావించింది ఈ చిన్న పుస్తకం.




**తెలంగాణ సాయుధ పోరాటం**

**శౌర్యగాథలు, నా అనుభవాలు**

**దుంపల మల్లారెడ్డి**

పేజీలు : 120, వెల :60/-

తెలంగాణ ప్రజలను ఉక్కుపాదంతో అణచిపెట్టి, వారి భావ సంస్కృతులను కాలరాచి, కరకు రాచరికం చేసిన వాడు నిజాం. ఆ పాలనపై తిరుగుబాటు చేసిన తెలుగు ప్రజలకు నేతృత్వం వహించింది నాటి కమ్యూనిస్టు పార్టీ. నిజాంపై సాయుధ పోరాటానికి పిలుపునిచ్చి అసమాన ధైర్య సాహసాలతో ముందుకు దూకిన కొదమసింహాలు కమ్యూనిస్టులు. వారు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా గెరిల్లా పోరాటాలు సాగించారు. నిజాం ప్రభుత్వ స్థైర్యాన్ని ఘోరంగా దెబ్బతీశారు. ఆనాటి తెలంగాణా సాయుధ పోరాటంలో పాల్గొన్న వీరకిశోరం దుంపల మల్లారెడ్డిగారు. ఆ పోరాటయోధుడు నాటి జ్ఞాపకాలను అక్షరబద్ధం చేశారు ఈ పుస్తకంలో.

**తెలంగాణ సాయుధ ప్రజాపోరాటం**

**- పుచ్చలపల్లి సుందరయ్య**

పేజీలు 168 : వెల : 100/-





తెలంగాణ సాయుధ ప్రజా పోరాటం పోరాటం మన దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగిన మహోన్నతమైన విప్లవ ప్రజా పోరాటం. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నిర్మూలన కోసం ప్రారంభమైన తెలంగాణా ప్రజాందోళన చివరికి సాయుధ పోరాట స్వరూపాన్ని తీసుకొని నైజాం ముష్కర మూకలనూ ఆ తరువాత నెహ్రూ సైన్యాలను ఎదిరించి ఐదేండ్లపాటు 1946 నుండి 1951 వరకూ సాగింది. గత రెండు వందల సంవత్సరాల చరిత్రలో తెలంగాణా ప్రజా పోరాటంతో పోల్చదగిన ఉద్యమం గాని, పోరాటంగాని మన దేశ చరిత్రలోనే లేదు. సుందరయ్యగారు రచించిన ఈ గ్రంథం అసలు తెలంగాణా పోరాటపు మొత్తం చరిత్ర. ఏ సామాజిక, రాజకీయ, భౌతిక పరిస్థితిల్లో ఆ పోరాటం పుట్టి పెరిగిందో వివరించి, మారిన పరిస్థితుల రీత్యా దాని ఉపసంహరణ ఎలా అవసరమైనదీ విశదీకరించి, అమూల్యమైన గుణపాఠాలు తీసిన గ్రంథం ఇది.

# తెలంగాణ సాహిత్యం


## వరంగల్‌జిల్లా కమ్యూనిస్టు ఉద్యమం

కె. వెంకటయ్య

పేజీలు 200 :    వెల : 100/-




నెహ్రూ ప్రభుత్వ హోం శాఖా మంత్రి సర్దార్ వల్లభాయ్‌పటేల్ తెలంగాణ సాయుధ పోరాటాన్ని 15 రోజులలో అణిచివేయగలనని ప్రగల్భాలు పలికాడు. ప్రజలు తాము సాధించుకున్న తమ విజయాలను రక్షించుకోవడానికి పోరాడారు. ఆనాటి వీరుల గాథలను, పోరాట చరిత్రను రచయితలు రికార్డు చేసారు. కాని ఆ తరువాత చరిత్రే అధ్యయనం చేయవలసిన అవసరం వుంది. ముఖ్యంగా కమ్యూనిస్టు ఉద్యమంలో వచ్చిన మార్పులు అదే ఒక జిల్లాలో పోరుగడ్డ అయిన వరంగల్ జిల్లాలో వచ్చిన మార్పులను రికార్డు చేయడానికి కలం పట్టారు  కె.వెంకటయ్య గారు. కమ్యూనిస్టుల పయనం మాత్రమే కాకుండా తరువాత కాలంలో వచ్చిన అనేక మార్పులను, పరిస్థితులను వివరంగా ప్రజల ముందుకు తేవడంలో అందులో ముఖ్యంగా సిపియం పార్టీ చేసిన కృషి ఈ పుస్తకంలో తేటతెల్లంగా కనపడుతున్నది.




## సైసై నల్గొండ వీరుడా

జి. రఘుపాల్


పేజీలు : 184,   వెల : 75/-

*తెలంగాణా పోరాట 60వ వార్షికోత్సవ సందర్భంలో ఇప్పటి వరకూ అంతగా వెలుగు చూడని వీరుల గాథలు సేకరించి 'వీర తెలంగాణ మాది' అనే పేరుతో ప్రజాశక్తి బుక్‌హౌస్ ప్రచురించింది. తర్వాత కాలంలో వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల గ్రామాలలో వివరాలు సేకరించి అందించాలన్న కృషి జరిగింది. 'వరంగల్ వీరగాథలు' అన్న గ్రంథం ఆ కోవలోనే వెలువడుతుంది. ఇప్పటికే లబ్ధప్రతిష్టులైన నాయకుల వివరాలు గాక ద్వితీయ శ్రేణి కార్యకర్తలపై ఈ పుస్తకం కేంద్రీకరించింది.*

## ప్రజల మనిషి ఏసిరెడ్డి

జి. రఘుపాల్

పేజీలు : 48   వెల : 20/-




కామ్రేడ్ ఏసిరెడ్డిగా ప్రజలలో పిలవబడిన నాయకుడు, నిత్యం ప్రజా సమస్యల పరిష్కారంలో చివరికంటా పనిచేసిన వ్యక్తిగా వరంగల్ జిల్లా ప్రజలకు సుపరిచితులు ఏసిరెడ్డి నరసింహారెడ్డి. ప్రజా ఉద్యమంలో వచ్చిన అనేక ఆటుపోట్లను తట్టుకొని నిర్ణయించుకున్న లక్ష్యానికి నికరంగా కట్టుబడి, పార్టీ విధానాలను అమలు జరిపిన మహనీయుడు. ఆయన జీవితకాలంలో పార్టీలో మితవాద, అతివాద పోకడలు వచ్చినప్పటికీ మార్క్సిస్టు పార్టీని అంటిపెట్టుకుని ప్రజలకు సేవచేశాడు. "నీ బాంచన్ కాల్మొక్తా" అని ప్రతిరోజూ భూస్వాములకు ఊడిగం చేసే జనాన్ని చైతన్యపరచి, జమిందారులకు ఎదురు నిలిపి వారిని వ్యక్తులుగా తీర్చిదిద్దడంలో అవిరళ కృషి కొనసాగించారు.


# తెలంగాణ సాహిత్యం


**తెలంగాణ పల్లెలు**

**శోధన**

**పేజీలు 280 : వెల : 200/-**

ఇటువంటి అధ్యయనాలు విస్తృతంగా గతంలో జరిగాయి. ఇప్పుడుకూడా నిర్వహించబడుతున్నాయి. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ఉద్యమాలు నిర్మించే సంఘాలకు, కార్యకర్తలకు స్థూల అధ్యయనం ఎంత అవసరమో అంతకన్నా ఎక్కువ క్షేత్రస్థాయి అధ్యయనం అవసరం. క్షేత్రస్థాయిలో ప్రజలను, వివిధ తరగతులను సమీకరించాలంటే వారి నిర్దిష్టమైన పరిస్థితులను అవగాహన చేసుకోవాల్సి ఉంటుంది. సరళీకరణ విధానాలు వచ్చిన తర్వాత వ్యవసాయంలో, రైతాంగంలోని భిన్నత్వాన్ని, వైవిధ్యాన్ని, చీలికలను ఇంకా వేగిర పరిచింది. అందుకే అధ్యయనం అవసరం ఇంకా పెరిగింది. అందుకే తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే ఉద్యమకారులకు, అలాగే గ్రామీణ జీవితాన్ని అర్థం చేసుకోవాలనే ఆసక్తి కలిగిన ఇతరులకు ఈ అధ్యయనం ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాము.




**తెలంగాణ భాష, సాహిత్య వికాసం**

**కె. ఆనందాచారి**

**పేజీలు : 256, వెల : 140/-**


ఇందులోని నలభై నాలుగు వ్యాసాలలో దాదాపు సగంమంది పరిశోధక విద్యార్థులు రాశారు. 14 మంది అధ్యాపక వృత్తిలో వుంటూనే పరిశోధనాత్మక వ్యాసాలు అందించారు. రచయితలుగా కవులుగా విమర్శకులుగా ఇందులో వుండడం విశేషం. నేటి రచయితలు, కవులు, కళాకారులకు ఆనాటి వారికి వున్న సామ్యాన్ని కూడా రచయితలు వ్యక్తీకరించారు. తెలంగాణకు వున్న ప్రత్యేకతల్లో ఇక్కడి రచయితలు ఆయా ఉద్యమాల్లో భాగస్వాములుగా వున్నారు. దూరంగా చూసి రచనలు చేయలేదు. వట్టికోట. దాశరథి, కాళోజీ, మగ్దుం, సురవరం, కాంచనపల్లి, సుద్దాల, పర్సా, సుంకర, వాసిరెడ్డి, షోయాబుల్లాఖాన్, మొదలైన వారందరు సాహిత్య కళారూపాలను సృజించడమే కాక ఉద్యమంలో స్వయంగా పాల్గొన్న యోధులు. ఈ రకమైన ఉద్యమ సహచరత్వాన్ని నేటి రచయితలు, కవులు, కళాకారులు, ఇంకా అలవర్చుకోవాల్సి ఉంది.

**తెలంగాణ సాయుధ పోరాటం**


**కందుకూరి రమేష్**

**పేజీలు : 160 వెల : 100/-**

*డా॥ కందుకూరి రమేష్ చరిత్ర పరిశోధకుడు, రచయిత, విద్యావేత్త. విద్యారంగంలో స్కూలు ఎడ్యుకేషన్‌లో భారత ప్రభుత్వపు జవహర్ నవోదయ విద్యాలయాలలో పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్ మరియు ప్రిన్సిపాల్‌గా, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ (DEC) మరియు యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (UGC) న్యూఢిల్లీలో డిప్యూటీ డైరెక్టర్‌గా, ప్రస్తుతం ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేయుచున్నారు. వీరి ఇతర రచనలు : "The left legacy : The Andhra Experience, 1934-56" Telangana Armed Struggle ; Ideology & Leadership మరియు "ఆంధ్ర రాష్ట్రంలో వామపక్ష ఉద్యమ చరిత్ర."*



# చరిత్ర




## చరిత్ర పూర్వయుగం

– ఇర్ఫాన్ హబీబ్, తెలుగు : కె. కేశవరెడ్డి

పేజీలు : 72, వెల :50/-


ఇప్పుడు మీ చేతిలో ఉన్న 'చరిత్ర పూర్వయుగం' భారతదేశంలో మానవజాతి తొట్టతొలి దశ, ఎలాంటి వ్రాతపూర్వక ఆధారాలు ప్రత్యక్షంగా కాని, పరోక్షంగాని కాని లభించడానికి ఎంతో ముందు కాలం గురించిన దశను వివరిస్తుంది. 'భారత ప్రజల చరిత్ర' అనే ఒక బృహత్తర ప్రాజెక్టులో ఇది భాగం. అయినప్పటికీ దీనంతట ఇదే స్వతంత్ర రచనగా కూడ ఉంటుంది. మొదటి అధ్యాయం, భారతదేశంలో నైసర్గిక స్వరూపం రూపుదిద్దుకోవడం గురించి, వాతావరణం, ప్రకృతి పరిసరాలు (వృక్షాలు, జంతుజాలం) గురించి – మన చరిత్ర పూర్వదశను, చరిత్రను తెలుసుకోవడానికి అవసరమైనంత మేరకు చెబుతుంది.

## సింధునాగరికత


– ఇర్ఫాన్ హబీబ్

తెలుగు : కె. కేశవరెడ్డి, ఈశ్వర్

పేజీలు : 116 వెల : 75/-




ఈ పుస్తకం ఒకే అంశం సింధు నాగరికతను వివరంగా చర్చించే రచన. భారత ప్రజా చరిత్ర సీరీస్‌లో రెండవది. "చరిత్ర పూర్వయుగం" మొదటిది. చరిత్ర పూర్వయుగం తర్వాతి చరిత్రను ఈ పుస్తకం వివరిస్తుంది. ఈ పుస్తకంలో ప్రధాన విషయం సింధు నాగరికత. 1500 బి.సి.కి ముందున్న కొన్ని ఇతర సంస్కృతులు అదనంగా చర్చించబడ్డాయి. ఈనాటి ప్రధాన భాషల మూలాలు కూడా ఈ పుస్తకంలో ఉన్నాయి.




## వేదయుగము

– ఇర్ఫాన్ హబీబ్

పేజీలు 116 : వెల : 80/-

'వేదయుగం' సి.1500 నుండి క్రీ.పూ 700 వరకు భారత చరిత్రను వివరిస్తుంది. రుగ్వేదం, తదనంతర వేదకాలం ఈ పుస్తకం పరిధిలోకి వస్తుంది. ఈ కాలానికి చెందిన భౌగోళిక అంశాలు, వలసలు, సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక వ్యవస్థ, సమాజం, మతము, తత్వశాస్త్రం – మొదలైన వాటి గురించిన అధ్యాయం దీనిలో ఉంటుంది. అనేక ఆధారాల ద్వారా ఆనాటి సాధారణ ప్రజల జీవన పరిస్థితులు, వర్గము, జెండర్ అంశాల గురించిన ప్రత్యేక పరిశీలన ఈ పుస్తకంలో లభిస్తుంది. పురాతత్వశాస్త్ర పరిశోధనల ఆధారంగా వివిధ ప్రాంతాల సంస్కృతులను ఒక ప్రత్యేక అధ్యాయం వివరిస్తుంది. ఇనుము యుగం కచ్చితంగా ఈ పుస్తకం పరిధిలోకి రానప్పటికీ, ఆ యుగానికి ప్రాతిపదికను అర్థం చేసుకునేందుకు దోహదపడే సమాచారానికి కూడ సముచిత స్థానం కల్పించబడింది.


## ఇనుము యుగం - మత విప్లవం

క్రీపూ. 700-350

– కృష్ణమోహన్ శ్రీమాలి, తెలుగు : ఫాతిమా

పేజీలు : 176 వెల :120/-


భారతదేశ చరిత్రలో క్రీ.పూ. 700 నుండి 350 వరకు నడచిన అత్యంత ప్రధానమైన దశ గురించి ఈ పరిశోధక గ్రంథం వివరిస్తుంది. ఈ దశలో ఇనుముకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానం వ్యాప్తి చెందింది, పనిముట్లు రూపు మార్చుకుని బహుళ మయ్యాయి, నగరాలు తలయెత్తాయి, వాణిజ్యం విస్తరించింది, సైనిక దళాలతోనూ, ఉన్నతాధికార వర్గంతోనూ కూడుకున్న బలమైన రాజ్యాలు ఉనికిలోకి వచ్చాయి, జైన, బౌద్ధాలు నిజమైన అర్థంలో మతవిప్లవాన్ని తీసుకువచ్చాయి. ఈ మొత్తం గురించి నాలుగు అధ్యాయాల్లో స్పష్టమైన, అరమరికలు లేని చిత్రణ వున్నది.




# చరిత్ర

## మౌర్యుల భారతదేశం

- ఇర్ఫాన్ హబీబ్, వివేకానంద ఝా
తెలుగు : టి. లలిత ప్రసాద్
పేజీలు : 176, వెల : 120/-




భారతదేశ చరిత్రలో క్రీ.పూ. 350 నుండి క్రీ.పూ. 185 వరకు గడచిన కాలాన్ని ఈ పరిశోధక గ్రంథం మన కళ్ల ముందుంచుతుంది. అలెగ్జాండర్ దండయాత్రను, ఆ తర్వాతి మౌర్య సామ్రాజ్య చరిత్రను ఇది వివరిస్తుంది. అశోకుని శాసనాలను వాటి ప్రాముఖ్యతను వెల్లడించే సవివరమైన అధ్యయనాన్ని మనకు అందిస్తుంది. శాసనాలు, లిపులు, పురావస్తు.. ఇలా అందుబాటులో ఉన్న పలు మూల వనరులను ఆధారంగా చేసుకుని ఆ కాలపు ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక వ్యవస్థలు పునర్నిర్మించింది.





## మౌర్యుల అనంతర భారతదేశం

200 క్రీ.పూ. - క్రీ.శ. 300
రాజకీయ ఆర్థిక చరిత్ర
- ఇర్ఫాన్ హబీబ్
- తెలుగు : టి. లలిత ప్రసాద్, ఫాతిమా
పేజీలు : 152 - వెల :120/-


భారతదేశ చరిత్రలో క్రీ.పూ. 200 నుండి క్రీ.శ. 300 వరకు గడచిన ఒక వైవిధ్యభరితమైన దశను ఈ గ్రంథం కూలంకషంగా శోధించింది. 500 ఏళ్ల ఈ సుదీర్ఘ కాలంలో ఇండో- గ్రీకులు, శకులు, కుషాణులు, శాతవాహనులు ఈ దేశ రాజకీయ రంగంలో ఎలా ప్రాబల్యం వహించారు, ఆర్థిక వ్యవస్థను వారే తీరుగా ప్రభావితం చేశారు... అనే అంశాలను అనేక చారిత్రక ఆధారాల ప్రాతిపదికగా ఇది సునిశితంగా విశ్లేషిస్తుంది.

## మధ్యయుగాల భారతదేశంలో టెక్నాలజీ

సి. 650-1750
- ఇర్ఫాన్ హబీబ్
తెలుగు : ఎం.బి. సూర్య
పేజీలు : 112 - వెల :80/-




మధ్యయుగాలలో (650-1750) భారతదేశం సాంకేతికపరంగా ఎలా ఉండేది? ఆనాటి ఉత్పత్తి ప్రక్రియలో ఎలాంటి పనిముట్లు వాడారు? భారతదేశంలో జరిగిన నూతన ఆవిష్కరణలు ఏమన్నా ఉన్నాయా? దేశ విదేశీ సాంకేతిక పరిజ్ఞానాల వల్ల ఆయా వృత్తులు, కళలు ఎలా ప్రభావితం అయ్యాయి. విదేశాలలో కనుగొన్న కొన్ని రకాల ఉత్పత్తులు, పనిముట్లు, సాధనాలు, విధానాలు ఎందుకు ఇక్కడ వాడుకలోకి రాలేదు? ఇండియాలో ఆనాడు యూరపులో వలే, ఇంకా ఇతర దేశాలలో వలే యాంత్రిక పరిజ్ఞానం ఎందుకు అభివృద్ధి చెందలేకపోయింది? .. ఇత్యాది అనేక ప్రశ్నలకు సమాధానాలను ప్రఖ్యాత చరిత్రకారుడు ఇర్ఫాన్ హబీబ్ ఈ టెక్నాలజీ చరిత్ర గ్రంథంలో ఎంతో హేతుబద్ధంగా, ఆధారసహితంగా చర్చించి రాబట్టారు.




## భారత ప్రజాచరిత్ర 28

- ఇర్ఫాన్ హబీబ్
పేజీలు : 150, వెల :100/-

భారత ప్రజాచరిత్ర సీరీస్‌లోని ఈ 28వ సంపుటం 1857 ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం నుండి ప్రథమ ప్రపంచ యుద్ధం వరకు భారత ఆర్థిక వ్యవస్థలో చోటుచేసుకున్న పరిణామాలను వివరిస్తుంది. భారత దేశంలో వలస పాలకుల ఆధిపత్యం అత్యున్నత స్థాయిలో కొనసాగిన కాలం ఇది. జనాభా, స్థూల ఉత్పత్తి, ధరలు, వలస పాలకులు లూటీ చేసిన సంపద, స్వేచ్ఛా వాణిజ్యం వెనుక సామ్రాజ్యవాద రాజకీయాలు, రైల్వేల నిర్మాణం, వ్యవసాయం, ప్లాంటేషన్లు, వ్యవసాయ వాణిజ్యీకరణ, కౌలుపై దాని ప్రభావం, రైతుల ఆదాయం, వ్యవసాయ కార్మికుల వేతనాలు, గ్రామీణ వినిర్మాణ కార్మికుల, ఆధునిక పరిశ్రమలు, సుంకాలు, ఎక్స్ఛేంజ్ విధానాలు, బ్యాంకింగు, ఫైనాన్సు, ద్రవ్య వ్యవస్థ, పన్నుల భారం, ఆర్థిక జాతీయవాదం - మొదలైన అంశాలను ఈ పుస్తకం చర్చిస్తుంది.


# చరిత్ర

### స్వతంత్రం తరువాత భారతదేశం

– బిపన్ చంద్ర, మృదుల ముఖర్జీ, ఆదిత్య ముఖర్జీ

తెలుగు : కె. కేశవరెడ్డి

పేజీలు : 708 వెల : 400/–




సమకాలీన చరిత్ర రచయితకు గౌరవాస్పదుడైన బిపన్ చంద్ర, మృదుల ముఖర్జీ, ఆదిత్య ముఖర్జీలు రచించిన భారత స్వాతంత్ర్య పోరాటం గ్రంథం అమితాదరణ పొంది నిరంతరం పునరుద్రణలు వెలువడుతూనే వుంది. అలాగే కృష్ణారెడ్డి రాసిన చరిత్ర గ్రంథాల సరీస్‌ను, డిఎన్‌ఝా ప్రాచీన భారతం, సతీష్ చంద్ర మధ్యయుగాల భారతదేశం, సుమిత్ సర్కార్ ఆధునిక భారతదేశం తదితర గ్రంథాలనుకూడా నవతెలంగాణ ప్రచురించింది. స్వతంత్రం తర్వాత భారతదేశం' అన్న బిపన్ చంద్ర బృందం రచన ఇప్పుడు తొలిసారి తెలుగులో వెలువడుతున్నది. ప్రత్యేకించి విద్యార్థుల, ఉద్యోగ పరీక్షార్థుల కోణం నుండి ప్రాథమిక సమాచార వనరు ఈ పుస్తకం.


### భారత స్వతంత్ర పోరాటం

బిపన్ చంద్ర, మృదుల ముఖర్జీ, ఆదిత్య ముఖర్జీ

తెలుగు : రావెల సాంబశివరావు, కె. కేశవరెడ్డి, కె. చక్రపాణి

పేజీలు : 504 – వెల : 350/–


భారత స్వతంత్ర పోరాటంలోని అన్ని స్రవంతులను సమగ్రంగా, తులనాత్మకంగా విశ్లేషించి అందించిన గ్రంథం ఇది. ప్రామాణిక పరిశోధకులు ఒక బృందంగా ఏర్పడి అందుబాటులో ఉన్న చారిత్రక పత్రాలు సమాచారంతో పాటు, పదిహేనువందల మందికిపైగా స్వతంత్ర సమరయోధులను ప్రత్యక్షంగా కలుసుకొని వారి ఇంటర్వ్యూల ఆధారంగా రూపొందించిన గ్రంథం ఇది. ఇలాంటి గ్రంథం తెలుగులో వెలువడటం ఇదే మొదటిసారి.




### ఆధునిక భారతదేశ చరిత్ర

– బిపన్ చంద్ర, తెలుగు : కె. కేశవరెడ్డి

పేజీలు : 334 వెల : 250/–





ఈ పుస్తకం బ్రిటిష్ ఇండియాగా చెప్పబడే కాలానికి సంబంధించిన స్థూల చిత్రాన్ని అందిస్తుంది. భారతదేశంలో జాతీయవాదం, వలసవాదాలపై నా స్వీయ పరిశోధనలు, ఈ రంగంపై వెలువడిన అనేక విజ్ఞానదాయకమైన గ్రంథాలు కూడా ఇందుకు ఆధారంగా తీసుకున్నాను. పాత సామ్రాజ్యవాద జాతీయవాద చరిత్ర కథనాలను సవాలు చేయడం, పునరుల్లేఖించడంతో పాటు ఈ పుస్తకం చరిత్ర రాజకీయ కథన శైలికి పరిమితం కాకుండా వివిధ పార్శ్వాల మధ్య అంతస్సంబంధాన్ని నొక్కి చెబుతుంది.

### ఆధునిక భారతదేశం1885-1947

– సుమిత్ సర్కార్, తెలుగు : కె. కేశవరెడ్డి

పేజీలు : 378 వెల : 150/–

భారత చరిత్ర గురించి చాలామంది చాలా రకాలుగా రాశారు. అత్యధికులు ఈ చరిత్రను సంపన్న వర్గాలు, వారి ప్రాబల్యాలు, వారి మధ్య సంఘర్షణలు – ఇలా వారి చుట్టూనే తిప్పారు. కాని అసలు చరిత్ర నిర్మాతలయిన ప్రజల పాత్రను వివరించిన వారు అరుదు. అలాంటి అరుదైన చరిత్ర రచయితల్లో సుమిత్‌సర్కారు ఒకరు. ఆయన ఈ చరిత్రను సామ్రాజ్యవాద వ్యతిరేకతను కేంద్రంగా చేసుకొని రచించారు. ఈ గ్రంథం విశిష్టత అదొక్కటే కాదు. ఆయన తాను ఈ పుస్తకరచన చేపట్టిన నాటికి ఉన్న అన్ని పరిశోధనా ఫలితాలను, లోతైన తన పరిశోధనలను జోడించి ఒక చక్కటి పాఠ్యగ్రంథం రూపంలో దీనిని మలిచారు.



# చరిత్ర


## సమగ్ర భారతదేశ చరిత్ర

భారతదేశ చరిత్రను అంశాల వారీగా, శాస్త్రబద్ధంగా పరిశీలించి వివరించడం ఈ పుస్తకంలోని నూతనత్వం. ఇదే రచయిత గతంలో రచించిన భారత చరిత్రకు ఇది పూర్తి భిన్నమైనది. సరికొత్త ప్రణాళికతో రూపొందించినది. కేవలం రాజకీయ అంశాలపైనే కాకుండా ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అంశాలపై కూడ ప్రధానంగా దృష్టి సారించిన గ్రంథం ఇది. అందుచేతనే ఇది సమగ్రమైనది. విద్యార్థులను మాత్రమే కాకుండా చరిత్ర పట్ల ఆసక్తి కలిగిన ప్రతి ఒక్కరిని దృష్టిలో పెట్టుకొని ఈ రచన సాగింది.




**ప్రాచీన యుగం**

– కె. కృష్ణారెడ్డి,
తెలుగు : సఫ్దర్ అహ్మద్
పేజీలు : 370 వెల : 250




**మధ్యయుగం**

– కె.కృష్ణారెడ్డి
తెలుగు : సఫ్దర్ అహమ్మద్
పేజీలు : 394, వెల : 250/–






**జాతీయోద్యమం**

– కె.కృష్ణారెడ్డి,
తెలుగు : గమిడి శ్రీనివాస్
పేజీలు : 222 వెల : 150/–

**ఆధునిక యుగం**

– కె.కృష్ణారెడ్డి, తెలుగు : కె. కేశవరెడ్డి
పేజీలు : 250 వెల : 150/–





**అర్ధరాత్రిస్వతంత్రం**
డొమినిక్ లాపిరే
లారీ కాలిన్స్
పేజీలు : 95 వెల : 50/–

చరిత్రను కథలాగా చెప్పే వరవడి పెట్టిన ప్రపంచ ప్రసిద్ధ గ్రంథం ఫ్రీడం ఎట్ మిడ్‌నైట్. బ్రిటిష్‌పాలన తుదిఘట్టంలో సాగిన చారిత్రాత్మక పరిణామాలను కళ్ళకు కడుతుంది. దేశవిభజన, మతకలహాలు, మహాత్ముని దారుణహత్య డాక్యుమెంటరీలా మీ ముందుంచుతుంది.

# చరిత్ర




**మధ్యయుగాల భారతదేశం**

– సతీష్ చంద్ర

తెలుగు : సఫ్దర్ అహ్మద్, వేణుగోపాలస్వామి

పేజీలు : **424** వెల : **250/-**


మధ్యయుగాల భారత దేశ చరిత్రను వివరించే ఈ గ్రంథం ఆనాటి సమాజం, సంస్కృతిని తీర్చిదిద్దిన శక్తులు, అంశాలను విశ్లేషిస్తుంది. సాధారణంగా నెలకొని ఉన్న అభిప్రాయానికి భిన్నంగా మధ్యయుగాల భారత దేశంలో గణనీయమైన మార్పులు చోటు చేసుకున్నాయని రచయిత వివరిస్తారు. భారత సామాజిక, సాంస్కృతిక అభివృద్ధికి భిన్న ప్రాంతాలు, విశ్వాసాలకు చెందిన ప్రజలు చేసిన కృషిని ప్రత్యేక శ్రద్ధతో పరిశీలిస్తారు.

**ప్రాచీన భారతదేశం**


– డి.ఎన్.ఝా

తెలుగు : తల్లావఝుల నళిని

పేజీలు : **132** వెల : **60/-**




ప్రాచీన భారత చరిత్రలో సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో పరిణామాలను, ప్రధానంగా భౌతిక ప్రాతిపదిక ఆధారంగా ఇది విశదీకరించి విశ్లేషిస్తుంది. దోపిడీ స్వభావంలో వచ్చిన మార్పులు, దాని ఫలితంగా సమాజంలో తలెత్తిన ఉద్రిక్తతలు, మతం, మూఢవిశ్వాసాలు సమాజంలో నిర్వహించిన పాత్రను ఈ పుస్తకం వివరిస్తుంది.




**భారతదేశ చరిత్ర**

– ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్

తెలుగు : అరుణానంద్

పేజీలు : **112** వెల : **50/-**


భారతదేశంలో ఇంతవరకు జరిగిన సామాజిక మార్పులు, యుద్ధాలు, వాటి వర్గధోరణి, సామాజిక మార్పుల్లో విభిన్న వర్గాల పాత్ర, భారతీయ సామాజిక వ్యవస్థ ప్రత్యేకతలు మొదలగు వాటిని సంగ్రహంగాను, స్పష్టంగాను వివరించారు.

**సమగ్ర ఆంధ్రప్రదేశ్** (సామాజిక, రాజకీయ చరిత్ర అబ్జెక్టివ్ రూపంలో..)

– వి.ఆర్. తూములూరి

పేజీలు : **96** వెల : **60/-**

ఏ కోచింగ్ సెంటర్ గడపతొక్కకుండానే స్వయం కృషితో తొలి ప్రయత్నంలోనే ఎపిపియస్సీ గ్రూప్–1లో విజయం సాధించి అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న వి.ఆర్. తూములూరి ఆంధ్రప్రదేశ్ చరిత్ర, తెలుగు సాహిత్యం పట్ల మక్కువతో విస్తృత అధ్యయనం చేశారు. అలాంటి వి.ఆర్. తూములూరి అత్యంత సమగ్రంగా, ప్రామాణికంగా ఈ పుస్తకాన్ని కూర్చారు.




# చరిత్ర

**భారత స్వాతంత్ర్య పోరాట చరిత్ర**


– ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్

తెలుగు : బొమ్మారెడ్డి, వాసిరెడ్డి, కొమ్మారెడ్డి

పేజీలు : **780** – వెల : **400/-**




భారత స్వాతంత్ర్య పోరాట సాధన ఘట్టాలను వాస్తవిక, శాస్త్రీయ దృష్టితో విశ్లేషించిన ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ రచన "భారత స్వాతంత్ర్య పోరాట చరిత్ర" ఎమర్జెన్సీ కాలంలో మలయాళ దినపత్రిక 'దేశాభిమాని'లో ధారావాహికంగా ప్రచురితమైన ఈ పుస్తకం మొట్టమొదట **1977**లో నాలుగు భాగాలుగా వెలువడింది. అత్యంత ప్రామాణిక రచనగా అందరి మన్నన పొంది తర్వాతి కాలంలో ఇంగ్లీషులోకి అనువదించబడి ఒకే బృహత్‌గ్రంథంగా ప్రచురితమైంది. అప్పటి నుంచి అనేక భాషలలో పదే పదే ముద్రణలు పొందుతున్నది.




**మానవ సమాజం**

– రాహుల్ సాంకృత్యాయన్

తెలుగు : కుప్రా చారుమతి

పేజీలు : **366** వెల : **150/-**


మానవ సమాజాన్ని గురించి నాకు లభ్యమైన శాస్త్రీయ పరిశోధనలను దీనిలో పొందుపరుస్తున్నాను. 'దేవలీ' క్యాంపు జైలులో నేను వున్నప్పుడు ఈ పుస్తకాన్ని రాశాను. భావితరం ఒక మెట్టు పైకి జేరేందుకు ఈ పుస్తకం ఉపయోగపడితే నాకు అది చాలు. అందుకు ఈ పుస్తకం ఖాయంగా ఉపయోగపడుతుంది.

**చరిత్రలో మతాలు**


–సెర్గియ్ తొకరెవ్

– తెలుగు : డి.బి.ఎస్.ఆర్.సి.హెచ్.మూర్తి

పేజీలు : **116** వెల : **50/-**




ప్రస్తుత ప్రపంచంలోని పలురకాలైన మత విశ్వాసాలు కలిగిన వారు అనేకంగా వున్నారు. ఏ మత విశ్వాసానికి కట్టుబడని వారున్నప్పటికీ సంఖ్యరీత్యా వారు చాలా స్వల్పమనే చెప్పాలి. దీనినిబట్టి ప్రపంచంలో మతానికున్న స్థానమేమిటో తెలుసుకోవచ్చు. పాలిత వర్గాలను అణచివేయడానికి పాలక వర్గాలు మతాన్ని ఒక సాధనంగా వినియోగించుకుంటున్నాయన్న సంగతి తెలియాలంటే మతాన్ని గురించి సవిమర్శనాత్మక అవగాహన అవసరం. అందుకు యీ చిన్న పుస్తకం కొంత మేరకు తోడ్పడగలదు.





**జనరల్ నాలెడ్జ్**

– కె. కృష్ణారెడ్డి

పేజీలు : **196** వెల : **130/-**

నేడు పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల సంఖ్య విపరీతంగా పెరగడంతో పాటు వారికోసం పుస్తకాలు కూడ తామర తంపరగా ప్రచురితమవుతున్నాయి. వాటిలో తమ అవసరాలను తీర్చగలిగిన పుస్తకాలను ఎంపిక చేసుకోవడం ఉద్యోగార్థులకు ఓ పెద్ద సమస్యగా ఉంది. పైగా వాటిలో సాధికారమైనవి ఏవో తెల్సుకోవడం మరింత కష్టంగా ఉంది. ఈ స్థితిలో సులువైన, సురక్షితమైన మార్గం ప్రామాణిక రచయితల పుస్తకాలపై మాత్రమే ఆధారపడటం. ఆ ఉద్దేశంతో రూపొందించినదే ఈ జనరల్ నాలెడ్జ్.

# ప్రపంచ చరిత్ర





**అమెరికా ప్రజల చరిత్ర**

– హోవార్డ్ జిన్

తెలుగు : బి. భాస్కర్, సత్యరంజన్

పేజీలు : 294 వెల : 150/-

మనకు తెలిసిన అమెరికా సంయుక్త రాష్ట్రాల చరిత్ర అంతా అక్కడి పాలక వర్గాల చరిత్రే. దానికి పూర్తి భిన్నంగా అమెరికా చరిత్రకు రాజకీయ, ఆర్థిక అధికార వ్యవస్థ వెలుపల ఉండే వారు ఎలా భావించారో, అనుభవించారో హోవార్డ్ జిన్ 'పీపుల్స్ హిస్టరీ ఆఫ్ యునైటెడ్ స్టేట్స్' (అమెరికా ప్రజల చరిత్ర) అనే గ్రంథంలో వివరించారు.





**ప్రపంచ ప్రజల చరిత్ర**

– క్రిస్‌హర్మాన్

తెలుగు : సప్దర్ అహ్మద్

పేజీలు : 528 వెల : 225/-

ఇది రాజులు, రాజ్యాల చరిత్ర కాదు. తేదీల కూర్పు అంతకన్నా కాదు. ఇది ప్రజల చరిత్ర. చారిత్రక క్రమంలో కీలకమైన సంఘటనలు, పరిణామాలు, వాటికి కారణాలు, వాటి వెనక ఉన్న శక్తులు, వాటిలో పాలుపంచుకున్న ప్రజల పాత్ర గురించి స్థూలంగా వివరిస్తుంది ఈ పుస్తకం.





**వెయ్యేళ్ళ చరిత్ర**

**1000-2000 ప్రపంచ పరిణామాలు**

– తెలకపల్లి రవి

పేజీలు : 162 వెల :60/-

వెయ్యేళ్ళ చరిత్రను రాయాలనుకోవడమే సాహసం. అందులోనూ క్లుప్తంగా సామాన్య పాఠకులకు కావాల్సిన రీతిలో రచించడం మరీ కష్టం. చక్కగా, సమర్థవంతంగా, సులభ శైలిలో పాఠకులను చదివింపచేసేట్లుగా ఆసక్తికరంగా సాగింది ఈ రచన.



**సంచలన శతాబ్దం**

– ఎరిక్ హాబ్స్‌బామ్, తెలుగు : వి.భాస్కర్

పేజీలు : 130 వెల : 70/-

సంచలనాత్మక 20వ శతాబ్దం గురించి ప్రపంచ ప్రఖ్యాత చరిత్రకారుడు ఎరిక్ హాబ్స్ బామ్ విశ్లేషణ ఇది. ఇటలీకి చెందిన ఆంటోనియో పోలిటోతో జరిపిన ఈ సంభాషణలో గడిచిన దశాబ్దం మనకిచ్చిన దేమిటి? 21వ శతాబ్దం తీరుతెన్నులపై అది ఎలాంటి ప్రభావం చూపుతుంది? లాంటి కీలకమైన ప్రశ్నలకు సమాధానాలను ఆయన దీనిలో వివరిస్తారు.



**మన ప్రపంచం**


– తెలకపల్లి రవి, సంజీవరెడ్డి

పేజీలు : 562 వెల : 200/-

ప్రపంచంలోని దేశ దేశాల చరిత్రను, రాజకీయ ఆర్థిక భౌగోళిక విశేషాలను తాజా పరిణామాలతో వివరించే అరుదైన రిఫరెన్స్ పుస్తకం. విద్యార్థులకే గాక విజ్ఞానాభిలాషులందరికీ ఎంతగానో ఉపకరించే విశ్వగవాక్షం.


# ఆర్థిక, రాజకీయాలు

**భారత ఆర్థిక వ్యవస్థ**
పరిణామక్రమం, వర్తమాన సమస్యలు
వి. శ్రీనివాసరావు
పేజీలు : 144 వెల : 50/-




ఆర్థిక విషయాలపై తెలుగులో పుస్తకాలు వెలువడటమే అరుదు. వర్తమాన ఆర్థిక అంశాలపై కొన్ని వెలువడుతున్నప్పటికీ ఆధునిక భారత ఆర్థిక వ్యవస్థ చారిత్రక పరిణామాన్ని వివరించి వర్తమాన పరిస్థితిని సరైన విధంగా అవగతం చేసుకోవడానికి దోహదపడే పుస్తకాలు బహు అరుదు. అలాంటి ఓ పుస్తకం ఇది. తొలుత 1999లోనే ఇది ప్రచురించబడింది. అప్పటికి దాదాపు దశాబ్ద కాలంగా దేశంలో అమలవుతున్న సరళీకృత నయా ఉదారవాద ఆర్థిక విధానాల తీరు తెన్నులను అది వివరించింది.


**మారుతున్న గ్రామీణ జీవనం**
– ఎస్.వి.కె
పేజీలు 120 : వెల : 60/-




ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలలో 74 గ్రామాలను సమగ్రంగా సర్వే చేసే కార్యక్రమాన్ని సుందరయ్య విజ్ఞాన కేంద్రం 2013-14లో చేపట్టింది. దాదాపు 500 మంది వలంటీర్లు సమాచార సేకరణలో పాల్గొన్నారు. ఈ సమాచారాన్నంతటిని క్రోడీకరించి, పరిశీలనకు పనికి వచ్చే విధంగా పట్టికలు తయారు చేసే కృషిలో 10 మందికి పైగా పరిశోధకులు పనిచేస్తున్నారు. ఇదంతా గణాంకాల వ్యవహారం. అది త్వరలోనే ప్రచురించబడుతుంది. కాని గణాంకాలలో ప్రతిబింబించని కుల వ్యవస్థ, కులవివక్ష లాంటి సామాజిక అంశాలను, ఇతర రాజకీయ అంశాలను ప్రత్యక్ష పరిశీలన ద్వారాను, చర్చలు, ఇంటర్వ్యూల ద్వారాను తెలుసుకొని వాటిని వ్యాసాల రూపంలో ఈ పుస్తకంలో పొందుపరిచారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలోని వివిధ కోణాలు, వందల సంవత్సరాలుగా ఘనీభవించిపోయిన భూస్వామ్య దోపిడీ సంబంధాలతో పాటు, మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్తపుంతలు తొక్కుతున్న నూతన ఆధిపత్య, దోపిడీ సంబంధాలను కూడ ఈ పరిశోధన వెల్లడిస్తుంది. ఓ వైపున పెట్టుబడిదారీ సంబంధాలు అభివృద్ధి చెందినా, మరోవైపున అంటరానితనం, కులవివక్ష కొనసాగుతున్న గ్రామీణ వాస్తవాన్ని ఈ పుస్తకం వెల్లడిస్తుంది.

**అభివృద్ధి పేదరికం**
– ఎస్. మహేంద్రదేవ్
పేజీలు : 88 వెల :50/-

ఇటీవల కాలంలో దేశంలో ఆర్థికాభివృద్ధి బాగా వేగం పుంజుకుంది. ఈ అభివృద్ధి ఫలితాలు సమాజంలోని అన్ని తరగతుల ప్రజలకు సమానంగా అందటం లేదని విశ్వసించే వ్యక్తి మహేంద్రదేవ్. ఈ అభివృద్ధి ప్రక్రియలో అందరిని భాగస్వాములను చేయడం లేదని కూడ ఆయన చెబుతారు. అందరూ భాగస్వాములయ్యే సమ్మిళిత అభివృద్ధి కావాలన్నది ఆయన ఆకాంక్ష. అభివృద్ధి ఫలితాలు అందరికీ అందుబాటులోకి రావాలని కూడ ఆయన గట్టిగా వాదిస్తారు. గత నాలుగేళ్లకాలంలో ఆయన రాసిన వ్యాసాలు ఈ వైఖరిని స్పష్టంగా ప్రతిబింబిస్తాయి.




**తెలుగు ప్రజాతీర్పు**
1952–2013 (61 ఏళ్ళ రాజకీయ విశ్లేషణ)
కొమ్మినేని శ్రీనివాసరావు
పేజీలు : 316 వెల : 400/-




తెలుగు తీర్పు పేరుతో ప్రతి శాసనసభ, పార్లమెంట్ నియోజకవర్గాల విపులీకరణతో పుస్తకాన్ని రూపొందించారు. 2002 నుంచి ప్రతి ఎన్నికల తర్వాత కొత్త సమాచారంతో ఇప్పటికీ ఆరు ముద్రణలు పొందింది. తెలుగులో రాజకీయ విశ్లేషణ మీద ఇంత ఆదరణ పొందిన పుస్తకం మరొకటి లేదు. శ్రీకాకుళం నుంచి పశ్చిమగోదావరి జిల్లా వరకు జిల్లాల వారీగా ఎన్నికల విశేషాలతో ఐదు పుస్తకాలు ప్రచురించారు. రాష్ట్ర శాసనసభలో జరిగిన ముఖ్య అంశాలను నాటి సమావేశాల తీరుతెన్నులపై మూడు పుస్తకాలు ప్రచురించారు.

# ఆర్థిక, రాజకీయాలు




**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలు (1919-2010)**

– ఆచార్య సూరం రాజు సత్యనారాయణరావు

పేజీలు : 316 వెల :125/-


మనదేశంలో రాష్ట్రాలు, ఎలా ఏర్పడ్డాయి? ఆంధ్రప్రదేశ్ ఎలా అవతరించింది? ముఖ్యమంత్రులు, మంత్రి వర్గాల పూర్వపరాలేమిటి? వాటికి విభజనోద్యమాల నేపథ్యం ఏమిటి? మరెన్నో ప్రశ్నలకు సమాధానాలను విశ్లేషణాత్మకంగా, విమర్శనాత్మకంగా వివరించేదే ఈ గ్రంథం. రాష్ట్రంలో రాజకీయ పార్టీల స్వరూప స్వభావాలను అవగాహన చేసుకోవడానికీ, భవిష్యత్తు ను అంచనా వేయడానికీ ఉపయోగపడే రచన ఇది. రాష్ట్ర రాజకీయాల సమీక్షకు దోహదకారి. రాష్ట్ర రాజకీయాలపై ఆసక్తి, అధ్యయన దృష్టి కలవారు తప్పక చదవాల్సిన గ్రంథం.

**కమిషన్లు - రికమండేషన్లు**


రైతు సంక్షేమం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే

సారంపల్లి మల్లారెడ్డి

పేజీలు :304 వెల :150/-




**2004** ఎన్నికల తరువాత రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సూచనలు చేయాల్సిందిగా కమిషన్లను వేసాయి. డా॥ ఎం.ఎస్.స్వామినాథన్, ప్రొ॥జయతిఘోష్, జస్టిస్ రాంచెన్నారెడ్డి కమిషన్లు ఏర్పడినాయి. ఆ కమిషన్లు నిర్ణీత కాలానికి ముందే తమ నివేదికలను ఇచ్చాయి. ఆ నివేదికలను పరిశీలించడానికి మంత్రులతో కేంద్రం, రాష్ట్ర స్థాయిలో ఉపసంఘాలు వేశారు, ఆ ఉపసంఘాలు, నివేదికలను ఆమోదిస్తూ అమలు చేపట్టాల్సింగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరాయి. పార్లమెంటు మరియు శాసనసభల్లో నివేదికలను అమలు జరపబోతున్నట్టు ప్రభుత్వాలు ప్రకటించాయి. కానీ, ఆచరణలో ఆ నివేదికలు కాగితాలకే పరిమితమయినాయి.




**ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి,**

**ఆర్థిక సంస్కరణలు:సవాళ్ళు**

– సి.హెచ్. హనుమంతరావు

తెలుగు : గుడిపూడి విజయరావు


పేజీలు : 210 వెల : 80/-

ఆర్థిక సంస్కరణలు సవాళ్ళ పూర్వ రంగంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అనుభవాన్ని ఈ గ్రంథంలోని వ్యాసాలు పరిశీలిస్తాయి. మొత్తం 22 వ్యాసాలలోని 15 వ్యాసాలను 'ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీ' ప్రత్యేక సంచికగా ప్రచురించింది. దీనిని బట్టి ఈ పుస్తకం పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎంత విలువైనదో తెలుస్తుంది.

**రాష్ట్రంలో నదీజలాలు**

సారంపల్లి మల్లారెడ్డి


పేజీలు : 240 వెల : 100/-





రాష్ట్రంలో అపారమైన జలవనరులున్నాయి. కృష్ణా, గోదావరి, పెన్న, తుంగభద్ర, వంశధార, నాగావళి మొదలైన అనేక నదులు రాష్ట్రంలో ప్రవహిస్తున్నాయి. ఈ నదులకు చిట్టచివరిలో ఉంది మన రాష్ట్రమే. మనవాటా నికర జలాలతో పాటు, మిగులు జలాలనూ వినియోగించుకోవచ్చు. అయినా దశాబ్దాలు గడిచినప్పటికీ రాష్ట్రంలో అత్యధిక సాగుభూమికి సేద్యపు నీటి సదుపాయం లేదు. వర్షమే ఆధారం. ఆర్భాటంగా ప్రభుత్వం జలయజ్ఞం ప్రారంభించి నప్పటికీ, ఆ పథకం మొత్తం అవినీతితో కూరుకుపోయింది. తప్ప, సాగునీటి సదుపాయం పెరిగింది నామమాత్రమే.

# తత్వశాస్త్రం

**లోకాయుత**
- దేవీప్రసాద్ చటోపాధ్యాయ
తెలుగు : హరిపురుషోత్తమరావు
పేజీలు : 192 వెల : 100/-





అసలు 'లోకాయత'కూ మిగతా తత్వశాస్త్రాలకూ మరో స్పష్టమైన తేడా వుంది. మిగతా 'నాగరికత' తత్వశాస్త్రాలకూ ఒక మూలపురుషుడు - తాత్వికుడు- అనేకమంది వ్యాఖ్యాతలు ఉంటారు. 'లోకాయత' అలాంటిది కాదు. సామాన్య జనం లోకాన్ని, లోక లక్షణాలను అర్థం చేసుకున్న తీరు... 'లోకాయత' నిజం చెప్పాలంటే అది 'అనుకోకుండా తరతరాల సామాన్య జనం చేసిన 'ఆలోచనల సంపుటి' 'లోకాయత'కు కొన్ని విశ్వాసాలు, అభిప్రాయాలు, ప్రవర్తనా సంప్రదాయం ఉంటుంది.




**మన తాత్విక వారసత్వం**
- ఎంవిఎస్ శర్మ
పేజీలు : 218 వెల : 100/-

భారతదేశ తాత్విక సంప్రదాయంలో బలమైన భౌతికవాద ధోరణులున్నాయని, ఈ ధోరణులు ఆధ్యాత్మిక లేదా భావవాద ధోరణులతో తీవ్రంగా పోరాటం చేశాయని డిడి కోసంబి, దేవీప్రసాద్ చటోపాధ్యాయలాంటి ప్రగతిశీల చరిత్రకారులు, తత్వవేత్తలు నిర్ద్వంద్వంగా నిరూపించారు.

**యోధుడు - సారథి**
- వి.ఎం. మోహన్‌రాజ్
తెలుగు : తెలకపల్లి రవి
పేజీలు : 242 వెల : 100/-





భారతీయ చింతనలో సాటిలేని స్థానమాక్రమించిన భగవద్గీతను భౌతికవాద కోణం నుంచి పరిశీలించిన రచన ఇది. మతపరమైన, ఆధ్యాత్మికమైన విశ్వాసాలనూ, పురాణాలు ఇతిహాసాలనూ శాస్త్రీయ దృష్టితో అధ్యయనం చేసి రాసింది. దీన్ని రచించిన వి.ఎం. మోహన్‌రాజ్ గ్రంథాలయ నిర్వహణలో చిరకాలం కీలక బాధ్యతలు నిర్వహించిన అధ్యయన శీలి.

# తత్వశాస్త్రం


**భారతీయ తత్వశాస్త్రంలో భావవాదం, భౌతికవాదం**

– దేవీప్రసాద్ చటోపాధ్యాయ, తెలుగు : తెలకపల్లి రవి

పేజీలు : 174 వెల :60/-




ఈనాటి మన తాత్విక అవసరాల కోణం నుంచి మన తాత్విక సంప్రదాయాలను విశ్లేషించడమే ఈ రచన ఉద్దేశ్యం. లౌకికతత్వం, హేతువాదం, శాస్త్రీయ దృష్టి అన్నవే నేటి ఆ అవసరాలు. ఈనాడు మనం దేన్నైతే ఎదుర్కొని పోరాడుతున్నామో దానికి వ్యతిరేకంగా పోరాడేందుకు మన తాత్వికులలో ఒక భాగం అమూల్యమైన సూచనలు అందజేశారు. వాటిని మనం పూర్తి ఆమోదంతోనూ, జాతీయ గర్వంతోనూ పెంపొందించవచ్చు.




**హేతువు తిరగబడింది**

మార్క్సిస్టు తత్వశాస్త్రం – ఆధునిక సైన్స్

– అలెన్ వుడ్, టెడ్‌గ్రాంట్

తెలుగు : పొట్లూరు వెంకటేశ్వరరావు

పేజీలు : 176 – వెల : 70/-


ఈ గ్రంథం తత్వశాస్త్రానికి సంబంధించినది. మార్క్సిస్టు గతి తార్కిక భౌతిక శాస్త్రానికి సంబంధించినది. శాస్త్రవేత్తలు ఏం చెప్పాలి? ఏం రాయాలి? సూచించే బాధ్యత తత్వశాస్త్రానిది కాదు. కాని అన్ని విషయాలపై మాట్లాడే హక్కు వారికుంది.

**తాత్విక భావనలు**

– దేవీప్రసాద్ చటోపాధ్యాయ

తెలుగు : రవీంద్రనాథ్ ఠాగూర్ – పిల్లలమర్రి

పేజీలు : 124 వెల :50/-




భారతీయ తత్వశాస్త్రాన్ని శాస్త్రీయంగా అవగాహన చేసుకోవాలనుకునే వారికి సుపరిచితమైన దేవీప్రసాద్ వివిధ సందర్భాలలో చేసిన ప్రసంగాలు, రాసిన వ్యాసాల సంకలనం ఇది. మతోన్మాదుల ప్రమాదం తీవ్రంగా ఉన్న నేటి పరిస్థితుల్లో భారతీయత తాత్విక ధోరణిలో భౌతికవాద సంప్రదాయాన్ని స్పష్టంగా వెలుగులోకి తెచ్చిన ఆయన రచనలు చెక్కుచెదరని ప్రాధాన్యత కలిగి ఉన్నాయి.


# విద్య

**ఎ.ఎస్.నీల్**


**సమ్మర్‌హిల్** (పిల్లల పెంపకంలో సంచలనం)

తెలుగు : సుంకర రామచంద్రరావు

పేజీలు : 338  వెల : 175/-




బిడ్డల పెంపకం గురించి రాసిన సమ్మర్‌హిల్ అనుభవాలు తల్లిదండ్రులు, టీచర్ల ఆకళింపు చేసుకోగలిగితే తమ వ్యక్తిత్వంలో దాగివున్న అనేకానేక సమస్యలనూ, అలజడులనూ, కొంతమేరకైనా వదిలించుకోవడానికి, తద్వారా పిల్లల పెంపకంలో కాస్తంత మెలకువగా వ్యవహరించడానికి వీలవుతుంది.




**విద్య - విలువలు**


పేజీలు : 96 వెల : 60/-

విద్యా విజ్ఞానాలు వ్యాప్తి చెందకుండా ఏ జాతి పురోగమనాన్ని వూహించలేము. విద్యాబోధనలోనూ, విద్యాలయాల నిర్వహణలోనూ నిరంతరం మార్పులు వస్తూనే వుంటాయి. అలాగే సామాజిక ఉపాధ్యాయులు విద్యార్థులకు మధ్యనా కుటుంబాలలో తల్లిదండ్రులకూ, పెద్దలకూ, పిల్లలకూ మధ్యనా ఎలాంటి సంబంధాలు వుండాలనేది కూడా నిరంతరం చర్చనీయాంశంగా ఉంటుంది.


బాల్యం నుంచి స్వేచ్ఛ

- జాన్ హోల్ట్

పేజీలు : 216, వెల : 100 /-




విద్యాసంబంధ విషయాలపై పలు గ్రంథాలు వెలువరించిన ప్రసిద్ధ రచయిత జాన్ హోల్ట్. బాలల స్థితిగతుల గురించి సామాజిక కోణంలో, మనోవైజ్ఞానిక కోణంలో ఆయన ఎంతో విలువైన విశ్లేషణలు చేశారు. ఆ విశ్లేషణల ఆధారంగా వినూత్నమైన, విప్లవాత్మకమైన సూత్రీకరణలు, నిర్ధారణలు అనేకం చేశారు. పుస్తకాన్ని అందిస్తున్నది. పిల్లల్ని అతి ప్రేమతో లేదా అతి క్రమశిక్షణతో ఎలా నిర్బంధ బాల్యానికి గురిచేస్తున్నామో 'బాల్యం నుంచి స్వేచ్ఛ' ఈ పుస్తకం వివరిస్తుంది. పిల్లల్ని స్వేచ్ఛగా పెరగనిస్తే, అలాంటి వాతావరణాన్ని కలుగచేస్తే ఎంతటి సత్ఫలితాలు లభిస్తాయో జాన్ హోల్ట్ దీనిలో ఎంతో సమర్థవంతంగా పాఠకులకు తెలియచేస్తాడు.





దేశభక్తి

- కె.ఎల్. కాంతారావు

పేజీలు : 172  వెల : 90/-

"దేశభక్తి అనే విషయం పాఠ్యాంశంలో భాగంగా లేకపోతే మన దేశం ఈ తరాన్నే గాదు, భావితరాన్ని కూడా కోల్పోతుంది. భావిపౌరులు దేశ శ్రేయస్సు కంటే తమ శ్రేయస్సుకే ప్రాధాన్యమిస్తారు." ఈ అంశాన్ని సోదాహరణంగా వివరించేదే ఈ పుస్తకం

# విద్య




'స్కూలంటే ఎలా ఉండాలి' పేరుతో తీసుకు వస్తున్న ఈ పుస్తకం 'అండర్ ఎచీవింగ్ స్కూల్' పేరుతో వెలువడింది. ప్రస్తుతం స్కూళ్ళు ఎలా ఉంటున్నాయి, అవి నిజంగా విద్యార్థులు నేర్చుకోవడానికి ఉపయోగపడుతున్నాయా, భవిష్యత్తుకు ఉపకరించే విధంగా విద్యార్థులకు అవి తర్ఫీదు ఇస్తున్నాయా - ఇలాంటి విషయాలను ఆయన ఈ పుస్తకంలో చర్చించారు. నేడు అత్యధిక స్కూళ్ళు వాటి బాధ్యతను నెరవేర్చడం లేదని, అవి పిల్లలను భయపెట్టే ప్రదేశాలుగా ఉంటున్నాయని, వాటిని పిల్లలు

**స్కూలంటే ఎలా వుండాలి**

**- జాన్‌హెూల్డ్**

**పేజీలు : 168, వెల 100 : /-**


అభిమానించడం మాట అటుంచి అవి తమ పాలిటి జైళ్ళు అని భావించే విధంగా తయారయ్యాయని తీవ్రమైన విమర్శలు గుప్పించారు. ఆ విమర్శలకు ఆయన సాధికారికమైన ఆధారాలను కూడా చూపించారు. విమర్శలు చేయడం, వాటిని సమర్థించుకోవడంతోనే ఆయన ఆగిపోలేదు, నిజమైన స్కూళ్ళంటే ఎలా ఉండాలో కూడా ఆయన చెప్పుకుంటూ వచ్చారు. అందుచేతనే ఇది విద్యావేత్తలకు, తల్లిదండ్రులకు, స్కూళ్ళ నిర్వాహకులకు ఎంతగానో ఉపకరించే పుస్తకం.

**పిల్లలు నేర్చుకోవడంలో ఎలా వెనుకబడతారు?**

**జాన్‌హోల్ట్, తెలుగు : డి.పాపారావు**

**పేజీలు : 218 వెల : 100/-**

ప్రతివారి ప్రపంచంలోనూ ప్రథమ స్థానం వారిపిల్లలదే. పిల్లలు బాగా చదవాలి, పైకి రావాలి,రాణించాలి, ఇదే ప్రతి వారి మనోవాంఛ. తాము ఇంతగా ప్రేమించే పిల్లల తెలివితేటలపట్ల వుండేసాధారణ అవగాహన ఎంత లోపభూయిష్టమో జాన్‌హోల్ట్ రాసిన ఈ పుస్తకం చెబుతుంది.నేర్చుకోవడాన్ని, చురుకుదనాన్ని కేవలం మార్కులలో మాత్రవే కొలవడం అనుచితమని చెబుతుంది. పిల్లలు ఏదైనా నేర్చుకునే క్రమంఅనేక రకాలుగా వుంటుందని సోదాహరణంగావివరిస్తుంది. పదేపదే పునర్ముద్రణలు పొందుతూప్రపంచ ఎ ా ్య ఎ ి త ొ ం గ ా తల్లితండ్రులకు,విద్యావేత్తలకు దిక్సూచి అయింది. పిల్లలపట్లమన దృక్పథాన్ని సమూలంగా మార్చేసే ఈ పుస్తకంతల్లితండ్రులందరూ తప్పక చదవాల్సింది.







పిల్లలకు బోధించడమంటే ఏదో పాంవాలు వల్లెవేయించడం కాదు. ప్రతి జాతి ప్రకృతిపరిసరాలకు సామాజిక నేపథ్యానికి అనుగుణమైన రీతిలో విలక్షణ విద్యా బోధనజరగాలి. బాలబాలికలు నేర్చుకోవడం ఒకసజీవ ప్రక్రియ. అది అనేక అంశాలతోముడిపడి వుంటుంది. దాన్ని ఎంతో శ్రద్ధగాపరిశీలించి ఆకళింపుచేసుకోవాలి. వారి

**టీచర్**

ఎస్.ఎ.వార్నర్

**పేజీలు :134 వెల : 60/-**


వారిపరిసరాలకు పరిస్థితులకు తగినట్లు చదువునేర్పించాలి. ఇదే ఈ పుస్తకంలో ప్రధానాంశం.రచయిత ఎస్.ఎ. వార్నర్ మొయిరీ జాతివిద్యార్థుల అభ్యసన ప్రక్రియను అత్యంతసన్నిహితంగా పరిశీలించి చేసిన రచన ఇది.విద్యారంగంతో ముడిపడిన వారందరూ చదవదగిన గ్రంథం.

**విముక్తి - విద్య**

పాలోఫ్రెయిరీ, తెలుగు : ఆర్.వి.ఆర్

**పేజీలు : 160 వెల : 80/-**

ఫాలోఫ్రెయిరె రచించిన ఈ పుస్తకం కొన్నిదశాబ్దాలుగా ప్రపంచంలోని ప్రామాణిక రచనలలో ఒకటిగా వెలుగొందుతున్నది. కేవలం విద్యాబోధనకే గాక ప్రజల విముక్తి కోసం పోరాడే వాళ్ళ వైఖరి ఎలా వుండాలో అమోఘంగా వివరిస్తుంది. పీడక సమాజంలో పీడనకు గురవుతున్నవాళ్ళ మనస్తత్వాలలో వచ్చే మార్పును విశ్లేషిస్తుంది.పీడితులు తమ స్థితిని గుర్తించి మార్పు కోసంపోరాడే చైతన్యం సంతరించు కోవాలంటే వారితోసంభాషణ తప్ప మార్గం లేదని సంభాషణాసంస్కృతిని ప్రబోధిస్తుంది. వర్గ సమాజంలో ప్రగతిశీలురైన ప్రతివారి అనుభవాలను కళ్ళకు గట్టే అమూల్య గ్రంథమిది. తెలుగులో సంపూర్ణ అనువాదం రావడం ఇదే ప్రథమం.




# విద్య

**మహనీయుల బడిచదువులు**

సం॥ తెలకపల్లి రవి

పేజీలు : 128 వెల : 75/-





ఎంత గొప్ప ప్రయాణమైనా మొదటి అడుగుతోనే ప్రారంభమవుతుందన్నట్టు గానే ఎంత మహావ్యక్తుల జీవితాలైనా పాఠశాలలోనే తొలుత రూపు దిద్దుకుంటాయి. వారెన్ని శిఖరాలు అధిరోహించిన మొదట నేర్పిన పాఠాలు నేర్పిన ఉపాధ్యాయులు తీర్చిదిద్దిన పరిసరాలను మర్చిపోలేరు. దేశంలోనూ రాష్ట్రంలోనూ కూడా సుప్రసిద్ధులైన పలువురు నాయకులు, మహాకవులు రచయితలు సంస్కర్తలు స్వయంగా అక్షరీకరించిన అనుభవాల సంకలనమే ఈ పుస్తకం. కందుకూరి వీరేశలింగం మొదలు మహాకవి శ్రీశ్రీ వరకూ, జాతిపిత గాంధీజీ మొదలు ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు వరకూ, పుచ్చలపల్లి, సుందరయ్య మొదలు అయ్యదేవర కాళేశ్వరరావు వరకూ మంది బడిచదువుల జ్ఞాపకాలను ఇందులో దర్శించవచ్చు.

**పిల్లల అలవాట్లు**

డాక్టర్ సుభాష్ సి. ఆర్యా

తెలుగు : పి. సుమతి

పేజీలు : 88 వెల : 50/-





డాక్టర్ సుభాష్ సి. ఆర్య మన దేశంలోని ప్రముఖ శిశు వైద్య నిపుణులలో ఒకరు. ఆయన గత 30 సం॥రాలుగా పిల్లల వైద్యంలో అనుభ'వం గడించారు. అనేక మెడికల్ జర్నల్స్, మాగజైన్లు, వార్తా పత్రికలలో పలు వ్యాసాలు రాశారు. 1990లో ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్‌కు అధ్యక్షుడిగా వున్న డా॥ఆర్య. ప్రస్తుతం న్యూఢిల్లీలోని సర్ గంగారామ్ ఆసుపత్రిలోని శిశువైద్య విభాగంలో సీనియర్ కన్సల్టెంట్‌గా వున్నారు.

– ది స్టేట్స్‌మన్

**భారతదేశ విద్యా చరిత్ర**

జాన్‌హోల్ట్, తెలుగు : డి.పాపారావు

పేజీలు : 136 వెల : 75/-





విద్యారంగ చరిత్రను శాస్త్రీయంగా అవగాహన చేసుకుంటేనే వర్తమానంలో దాన్ని ఎలా మలుచుకోవాలి ఎలా పరిశీలించాలన్నది బోధపడుతుంది. విద్యారంగంపై విస్తృతంగా అధ్యయనం చేసిన రచయిత విద్యావేత్త కొమ్మారెడ్డి కేశవరెడ్డి స్వతంత్ర భారతదేశానికి చారిత్రకంగా సంక్రమంచిన విద్యా వ్యవస్థను తర్వాత వచ్చిన మార్పులను సోదాహరణంగా విశ్లేషిస్తూ చేసిన రచన ఇది.

**పిల్లల భాష - ఉపాధ్యాయుడు**

కృష్ణకుమార్, తెలుగు : డి. చంద్రశేఖర్

పేజీలు : 72 వెల : 35/-




